క్లుప్తంగా

టాపర్లకు బహుమతులు



పదో తరగతి టాపర్లతో రూరల్ సీఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐ నిరంజన్‌రెడ్డి

ఎమ్మిగనూరురూరల్: కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని రూరల్ సీఐ మోహనన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక బనవాసి ఏపీ గురుకుల పాఠశాలలో.. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. బనవాసి ఏపీ గురుకుల పాఠశాల విద్యార్థిని హెచ్.వాసంతి 581 మార్కులు, డి.బి.అంజలి 577, కడివెళ్ల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి వై.మాధవి 573, ఉదయ్‌కిరణ్ 573 మార్కులు సాధించి బహుమతులు అందుకున్నారు.

పండ్ల మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న ఉపాధి అధికారులు

మద్దికెర: ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, ఆసక్తి కలిగిన చిన్న, సన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ రవీంద్రనాథ్, వైస్ ఎంపీపీ మహేశ్వరరెడ్డి సూచించారు. సోమవారం రైతులకు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద ఉచితంగా పండ్ల మొక్కలను పంపిణీ చేయడంతో పాటు మూడేళ్ల పాటు పరిరక్షణ ఖర్చులు మంజూరు చేస్తుందన్నారు. మొక్కల ఎదుగుదలను బట్టి బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. టీఏ వెంకటేశ్వరరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు రాజకుమార్, హనుమేష్, రైతులు ఉన్నారు.

భూ ఆక్రమణలు గుర్తించండి

మద్దికెర: మండలంలోని ఆయా గ్రామాలలో ఆక్రమణకు గురైన వాగులు, వంకలు, పోరంబోకు భూములను గుర్తించాలని తహసీల్దార్ నాగభూషణం ఆదేశించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ, సర్వేయర్లు, వీఆర్వోలుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాలలో ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినా, పంటలు సాగు చేస్తున్నా వాటిని వివరాలను సర్వే నంబర్లతో పాటు నమోదు చేయాలన్నారు. ఆక్రమణలు తొలగించి స్థలాలు తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఆర్ఐ రవికుమార్, ఈఓఆర్డీ మద్దిలేటిస్వామి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం

తుగ్గలి: ఎస్వీయూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి పల్లి సూర్యచంద్ర డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మండలంలోని రాంపల్లికి చెందిన వెంకటరాముడు, జయమ్మ దంపతుల కుమారుడు సూర్యచంద్ర పత్తికొండ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ప్రొఫెసర్ పి.వెంకటసుబ్బారెడ్డి పర్యవేక్షణలో నావెల్ మిషన్ లెర్నింగ్ అప్రోచెస్ టు క్లాసిపై ది సెంటిమెంట్ వాల్యూ ఆఫ్ న్యాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ ఇన్ తెలుగు డేటా అనే అంశంపై పరిశోధన చేశారు. డాక్టరేట్ అందుకోవడం పట్ల తోటి స్నేహితులు, గ్రామస్తులు సూర్యచంద్రను అభినందించారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



ప్రవీణ్‌కుమార్ (ఫైల్)

హాలహర్వి: మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతిచెందాడు. వివరాలు.. హాలహర్వికి చెందిన కిష్టప్ప, సరళమ్మ దంపతుల పెద్ద కుమారుడు ప్రవీణ్‌కుమార్ (27) సింటెక్స్ ట్యాంకులోకి నీరు ఎక్కించేందుకు మోటార్ స్విచ్ ఆన్ చేసేందుకు వెళ్లి విద్యుదాఘాతానికి గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య అరవింద, కుమార్తె చైత్ర ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హాస్టల్‌ను పునఃప్రారంభించాలి

హొళగుంద: మండల కేంద్రంలో ఎస్సీ బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఆదోనిలో సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

నేటి నుంచి సోషల్ ఆడిట్

కృష్ణగిరి: ఉపాధి హామీ పథకంలో భాగంగా వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి 16వ విడత సామాజిక తనిఖీ మంగళవారం నుంచి చేపట్టనున్నట్లు జిల్లా విజిలెన్స్ అధికారి సిద్ధలింగమూర్తి, ఏపీడీ లక్ష్మన్న తెలిపారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో సోమవారం ఆడిట్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి 31 వరకు జరిగిన రూ.11.44 కోట్ల పనులకు సంబంధించి విచారణ చేస్తామన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● ఏ అధికారి చుట్టూ తిరగలేదు



నా పేరు సావిత్రి. బసినేపల్లి గ్రామం. గతంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ఎన్నో అవస్థలు పడ్డాను. పనులు వదులుకుని మండల కార్యాలయాల చుట్టూ తిరిగినా సారోళ్లు అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేసేవారు. జగనన్న ప్రభుత్వం వచ్చాక అధికారుల చుట్టూ తిరిగే పని లేకుండా పోయింది. సురక్ష పథకంలో భాగంగా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా అందజేశారు. ఏ అధికారి చుట్టూ తిరగలేదు. దీంతో వ్యయప్రయాసలు తప్పాయి. ఇలాంటి ప్రభుత్వం ఉంటే అందరికీ మేలు కలుగుతుంది.

● అర్జీ ఇచ్చిన వెంటనే ధ్రువీకరణ పత్రం



ఈ ఫొటోలో సర్టిఫికెట్ అందుకుంటున్న వ్యక్తి పేరు సత్తార్ హాజీ. ఆలూరులోని ఎల్లార్తి రోడ్డులో నివాసం ఉంటున్నాడు. గతంలో ఇతని పిల్లలకు ఈబీసీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా వివిధ కారణాల చేత ఆలస్యమైంది. ఈ నేపథ్యంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోగా వెంటనే స్పందించిన సచివాలయ సిబ్బంది విచారణ జరిపి కుల ధ్రువీకరణ పత్రం అందించడంతో సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపాడు.

● ఉచితంగా అందజేశారు



నా ఇద్దరు కుమార్తెలు సుకన్య 6వ తరగతి, పావని 4వ తరగతి ప్రభుత్వ బడిలో చదువుతున్నారు. వారికి అవసరమైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మాఊరి సచివాలయంలో ఉచితంగా కేవలం ఒక్క రోజులోనే తీసుకున్నాను. గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని పత్రాలు పొందాలంటే రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవించే మాలాంటి వారిని దృష్టిలో ఉంచుకుని కేవలం ఒక్కరోజులోనే వేగంగా, ఉచితంగా సేవలందించడం చాలా ఆనందదాయకం. – జి.ఆంజినేయులు, హోసూరు

రైతన్నకు అభయం





హొళగుంద ఆర్బీకేలో పంట బీమా అర్హుల జాబితాను ప్రదర్శిస్తున్న దృశ్యం (ఫైల్), తుంబళబీడులో పంట నష్టం వివరాలు నమోదు చేస్తున్న అధికారులు (ఫైల్)

- ● డివిజన్‌కు రూ.134.79 కోట్ల పంటల బీమా మంజూరు
- ● 1,62,239 మంది రైతులకు లబ్ధి
- ● హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

పత్తికొండటౌన్: ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతాంగానికి అండగా నిలుస్తున్నారు. పంట నష్టం జరిగిన సీజన్‌లోనే పరిహారం అందిస్తామన్న మాట నిలబెట్టుకుంటూ 2022–23 ఖరీఫ్‌కు సంబంధించి పంటలు సాగుచేసి నష్టపోయిన రైతులకు వాతావరణ ఆధారిత బీమా, దిగుబడి ఆధారిత బీమా కింద పరిహారం మంజూరు చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు పంపిన పంట నష్టం అంచనాల మేరకు ప్రభుత్వం బీమా పరిహారం మంజూరు చేసింది. పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లోని 3,97,131 ఎకరాలకు సంబంధించి 1,62,239 మంది రైతులకు రూ.134.79 కోట్ల పరిహారం మంజూరైంది. ఇప్పటికే అర్హుల జాబితాను ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్బీకే) నోటీసు బోర్డులలో ఉంచారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 3వ తేదీలోగా సంబంధిత అధికారులకు తెలిపాల్సి ఉంటుంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి, రైతు దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 8వ తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బటన్ నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో బీమా పరిహారం జమ చేయనున్నారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

మండలాల వారీగా మంజూరైన బీమా పరిహారం

మండలం	రైతులు	విస్తీర్ణం (ఎకరాలు)	మంజూరైన పరిహారం (రూ.కోట్లలో)
పత్తికొండ	14,845	33,212	22.45
తుగ్గలి	14,552	35,735	13.52
మద్దికెర	3,200	7,148	5.01
క్రిష్ణగిరి	21,245	57,054	14.57
వెల్దుర్తి	10,998	20,995	5.69
మొత్తం	64,840	1,54,145	రూ.61.27 కోట్లు
ఆలూరు నియోజకవర్గం			
మండలం	రైతులు	విస్తీర్ణం (ఎకరాలు)	మంజూరైన పరిహారం (రూ.కోట్లలో)
ఆలూరు	12,307	37,851	8.77
ఆస్పరి	17,409	48,230	8.82
చిప్పగిరి	4,470	13,774	2.54
దేవనకొండ	10,360	23,539	7.02
హాలహర్వి	7,258	20,299	13.85
హొళగుంద	8,936	26,787	6.15
మొత్తం	60,740	1,70,481	రూ.47.19 కోట్లు
ఎమ్మిగనూరు నియోజకవర్గం			
మండలం	రైతులు	విస్తీర్ణం (ఎకరాలు)	మంజూరైన పరిహారం (రూ.కోట్లలో)
గోనెగండ్ల	4,814	4,860	5.55
నందవరం	15,776	37,047	8.09
ఎమ్మిగనూరు	16,069	30,597	12.68
మొత్తం	36,659	72,505	రూ.26.33 కోట్లు

అండగా నిలిచారు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పంటలు దెబ్బతిన్న ప్రతిసారీ పరిహారం అందిస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారు. గతేడాది ఎల్లెల్సీ కింద ఎకరం పొలంలో వరి సాగు చేశా. వర్షానికి పంట దెబ్బతినడంతో పరిహారం డబ్బులు బ్యాంకు ఖాతాలో వేసి ఆదుకున్నారు. ఈ ఏడాది పత్తి సాగు చేస్తే దానికి కూడా పరిహారం అందిస్తున్నారు. పంటలు దెబ్బతిన్ని ప్రతిసారి మాలాంటి పేద రైతులకు పరిహారం అందించి అండగా నిలుస్తున్నారు.
– తాయమ్మ, రైతు, గజ్జహళ్లి, హొళగుంద

ప్రభుత్వం ఆదుకుంది



గతేడాది ఖరీఫ్‌లో నాకు ఉన్న 9 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశాను. సకాలంలో వర్షాలు రాక పంట దిగుబడి రాలేదు. ఆర్బీకే సిబ్బందికి విషయం తెలియజేయగా ఈ–క్రాప్ నమోదు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం పరిహారం విడుదల చేసిందని తెలిసింది. ఆర్బీకేలో ఉంచిన అర్హుల జాబితా చూసుకున్నాను. నాకు రూ.95,269 నగదు మంజూరైంది. 8వ తేదీన బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తారని సారొళ్లు చెప్పారు. పంట నష్టపోయిన నన్ను ప్రభుత్వమే ఆదుకుంది. వ్యవసాయానికి ఇకపై ఇబ్బంది ఉండదు.
– వంద్రప్ప, రైతు, మొలగవల్లి కొట్టాల

ఆర్బీకేల్లో లబ్ధిదారుల జాబితా



బీమా పరిహారం మంజూరైన లబ్ధిదారుల జాబితా ఆయా ఆర్బీకేల్లో నోటీసు బోర్డులో ఉంచాం. జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే వ్యవసాయశాఖ సిబ్బందికి తెలపాలి. ఈ నెల 8వ తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బటన్‌నొక్కి పరిహారం నిధులు రైతుల ఖాతాల్లో జమచేస్తారు.
– విజయకుమార్, ఏడీఏ, పత్తికొండ

సర్వర్ సమస్య పరిష్కరించండి

ఆలూరు రూరల్: రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు ఈ–పాస్ మిషన్‌లో సాంకేతిక లోపం వల్లే లబ్ధిదారుల నుంచి రెండుసార్లు బయోమెట్రిక్ వేయించుకుంటున్నామని ఎండీయూ వాహన ఆపరేటర్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు సోమవారం స్పందనలో వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ.. రేషన్ పంపిణీలో భాగంగా చెక్కరకు ఒకసారి, బియ్యం, రాగులకు ఒకసారి లబ్ధిదారులు బయోమెట్రిక్ వేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. తహసీల్దార్ స్పందిస్తూ సర్వర్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

పాఠశాలకు బీరువా విరాళం

మద్దికెర: స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సోమవారం రూ.12 వేలు విలువ చేసే బీరువాను విరాళంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుకు అందజేశారు.

అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించం

పత్తికొండటౌన్: అసాంఘిక కార్యకలాపాలను సహించబోమని పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక పోలీసు సబ్‌డివిజన్ కార్యాలయంలో డీఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ.. పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లోని 12 పోలీసుస్టేషన్ల పరిధిలోని సీఐలు, ఎస్ఐలకు శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక సూచనలు ఇచ్చామన్నారు. మట్కా, జూదం, పేకాట, అక్రమ మద్యం రవాణా, నాటుసారా తయారీ తదితర అసాంఘిక కార్యాకలాపాల కట్టడికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలు, సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచామన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలన్నారు. అలాకాకుండా గొడవలు పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సోర్స్ సర్టిఫికెట్ తప్పనిసరి



గోనెగండ్లలో పురుగు మందుల షాపును తనిఖీ చేస్తున్న ఏడీఏ మహమ్మద్ ఖాద్రి, ఏఓ హేమలత

గోనెగండ్ల: విత్తన దుకాణ దారులు సోర్స్ సర్టిఫికెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రి, ఏఓ హేమలత సూచించారు. సోమవారం గోనెగండ్లలో విత్తన దుకాణాలను వారు తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లో విత్తనాలకు సంబంధించి సోర్స్ సర్టిఫికెట్స్, రికార్డులను చూపించనందున కిరణ్ హైబ్రిడ్ సీడ్స్‌లో రూ.1,65,753. శ్రీ భవాని ట్రేడర్స్ నందు రూ.4,17,250. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ట్రేడర్స్‌లో రూ.48,592. అలాగే జైకిసాన్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్‌లో రూ.63,975 విలువ గల విత్తనాల అమ్మకాలను నిలిపివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విత్తన డీలర్లు సోర్స్ సర్టిఫికెట్స్ చూపించే వరకు విత్తనాల అమ్మకాలు చేయరాదని సూచించారు. అలాగే అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని, ప్రతి నెలా 5వ తేదీలోపు షాపు క్రయవిక్రయాల వివరాలు సమర్పించాలని డీలర్లకు సూచించారు. రైతులు కొనుగోలు చేసిన ఉత్పత్తులకు రసీదు తీసుకొని పంట పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలన్నారు. వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వెల్దుర్తి: పట్టణంలోని సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో సరైన ధ్రువపత్రాలు లేపి కారణంగా రూ.21.24 లక్షల విలువైన 1,328 ప్యాకెట్ల మొక్కజొన్న విత్తనాల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఏఓ అక్బర్‌బాష తెలిపారు. సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించి స్టాకు, రిజిస్టర్లు పరిశీలించారు. అమ్మకాలు నిలిపేసిన విత్తనాలకు సరైన పత్రాలు నిర్ణీత సమయంలో చూపాలని యజమానిని ఆదేశించారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం



బొల్లవానిపల్లెలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

తుగ్గలి: అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటున్నామని, తమది సంక్షేమ ప్రభుత్వమని, అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వివరించారు. ఆమె సోమవారం వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథరెడ్డి, బసిరెడ్డి, ఎంపీపీ ఆదెమ్మ, సర్పంచ్ సౌజన్యతో కలిసి బొల్లవానిపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలు, టీడీపీ నాయకులను ప్రసన్నం చేసుకోవాల్సి వచ్చేదని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ పానలో ప్రజలకు చేకూరుతున్న లబ్ధిని చూసి ఓర్వలేకే టీడీపీ నాయకులు మరోసారి మభ్యపెట్టేందుకు కుట్రలకు తెరతీస్తున్నారని వారిని నమ్మవద్దన్నారు. సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేష్, పులికొండ నాయక్, మల్లికార్జునరెడ్డి, నాగప్ప, రంగన్న, హనుమంతు, శేఖరరెడ్డి, రామకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



సీసీ రోడ్డు, మంచినీటి పైప్‌లైన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి

ఎమ్మిగనూరుటౌన్: పట్టణ ప్రజల అవసరాలకనుగుణంగా పలు వార్డుల పరిధిలో కోట్లాది రూపాయలతో సీసీ రోడ్లు, మంచినీటి పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 18వ వార్డులో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, రూ.5 లక్షలతో మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటుతో పాటు 7, 8 వార్డుల్లో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ కేఎస్ రఘు, కమిషనర్ గంగిరెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జ్‌లు సోమేష్, సునీల్‌కుమార్, సూరిలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు దశల వారీగా సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ డీఈలు మనోహర్‌రెడ్డి, నీరజ, ఏఈ శరత్, వక్ఫ్ బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు రియాజ్ అహమ్మద్, వైఎస్సార్‌సీపీ నాయకులు బుట్టారంగయ్య, నజీర్‌అహమ్మద్, యుకె రాజశేఖర్, షబ్బీర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి 'జగనన్న సురక్ష' షెడ్యూల్

ఆస్పరి/నందవరం/తుగ్గలి/కృష్ణగిరి/గోనెగండ్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం డివిజన్ వ్యాప్తంగా పలు గ్రామాల్లో నిర్వహించనున్నారు. ఆస్పరి మండలంలోని ఆస్పరి–2, ములుగుందం–1 గ్రామ సచివాలయాలు, నందవరం మండలం హాలహర్వి గ్రామంలో సచివాలయాలు– 1, 2, తుగ్గలి మండల పరిధిలోని ముక్కెళ్ల, పగిడిరాయి గ్రామ సచివాలయాలు, కృష్ణగిరి మండల పరిధిలోని పోతుగల్లు, చిట్యాల గ్రామ సచివాలయాల్లో, గోనెగండ్ల మండల పరిధిలోని అలువాల, బి.అగ్రహారం గ్రామ సచివాలయాల్లో సురక్ష కార్యక్రమం ఉంటుందని ఆయా మండలాల అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అవసరమయ్యే 11 రకాల ధ్రువపత్రాలను ఉచితంగా అందజేస్తారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కన్నడ పుస్తకాల పంపిణీ



సిరుగుప్పలో కన్నడ పాఠ్య పుస్తకాలను టీచర్లకు అందజేస్తున్న కర్ణాటక విద్యా శాఖాధికారులు

హొళగుంద: ఏపీలోని హొళగుంద, హాలహర్వి, కౌతాళం, ఆదోని మండలాల్లోని కన్నడ పాఠశాలలకు సోమవారం కర్ణాటక ప్రభుత్వం ఉచితంగా కన్నడ పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసింది. దీనికి సంబంధించి సిరుగుప్పలో ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు తాలూకా విద్యాధికారి గుర్రప్పతో కలిసి ఆయా మండలాల కన్నడ టీచర్లకు పుస్తకాలు అందజేశారు. 42 కన్నడ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 980 మంది విద్యార్థులకు 9 వేల పైచిలుకు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. దీనిపై టీచర్లతో పాటు గడినాడ కన్నడ సంఘం నాయకులు కర్ణాటక ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అవి-ఇవి

ఫీజుల దోపిడీని అరికట్టాలి

ఆలూరు రూరల్: నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సోమవారం ఎంఈఓ కోమలాదేవికి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠ్య, నోటు పుస్తకాల పేరిట దోచుకుంటున్నారని వాపోయారు. ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

తాగునీటి ఎద్దడి తీర్చండి

ఆలూరు: మండలంలో తాగునీటి ఎద్దడి తీర్చాలని ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు సోమవారం ఈఓ బి.కృష్ణకుమార్‌ను కోరారు. తాగునీటి ఎద్దడిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఎల్లెల్సీ కాలువ ఆధునీకీకరణ పనులు జరుగుతుండడంతో టీబీ డ్యాం ఇంజినీర్లు నీటిని విడుదల చేయడం లేదన్నారు. నీరు సక్రమంగా సరఫరా చేయాలని కోరారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

వెల్దుర్తి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జువాలజీ లెక్చరర్ పోస్టుకు గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్స్‌పాల్ కె.నాగభూషణ రెడ్డి తెలిపారు. ఈ నెల 5వ తేదీ సాయంత్రంలోపు దరఖాస్తులను అందజేయాలని, 6న దరఖాస్తుల పరిశీలన అనంతరం నియామకం జరుగుతుందని పేర్కొన్నారు.

చేపల పెంపకానికి వేలం

వెల్దుర్తి: బోగోలు చెరువులో ఏడాది పాటు చేపల పెంపకానికి సోమవారం గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించిన వేలంలో ఉగాది రాజు రూ.5.60 లక్షలకు హెచ్చుపాడి హక్కులను దక్కించుకున్నాడు. రెండ్రోజుల క్రితం వేలం పాట నిర్వహించేందుకు ప్రయత్నించగా గత వేలాల జమ, ఖర్చులు తేల్చాలన్న వైరి వర్గాల వాదనలతో వాయిదా పడింది. తిరిగి నిర్వహించిన వేలంలో 13 మంది పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు వెంకట్రామిరెడ్డి, కమలాకర్‌ల ఆధ్వర్యంలో జరిగిన వేలంలో సర్పంచ్ అమర్‌నాథ్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వైభవంగా ఉరుసు

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని సిరాలదొడ్డి సబ్‌స్టేషన్ సమీపంలో వెలసిన బాబా ఫరీద్ గంధోత్సవం కేఎస్ఎస్‌బీ నూర్‌బాబా స్వాములు, కేఎస్ఎస్‌బీ ఖాదర్‌బాబాస్వాముల ఆధ్వర్యంలో జరిగాయి. ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజామున వరకు గంధం వేడుకల అనంతరం సాయంత్రం ఉరుసు ఘనంగా నిర్వహించారు. ఉరుసు మహోత్సవానికి బళ్లారి, హోస్పేట్, మహారాష్ట్ర, డెన్మార్క్, యూఎస్ఏ, సింగపూర్ నుంచి వచ్చి భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

న్యాయం చేయాలని ఆందోళన

తుగ్గలి: సాగు భూమిని తమ పేరిట ఆన్‌లైన్‌లో నమోదు చేయాలంటూ బొందిమడుగులకు చెందిన మహిళా రైతు సుంకులమ్మ, కుటుంబ సభ్యులు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. 287–1ఏ సర్వే నంబర్‌లో 1.47 ఎకరాల అసైన్డ్ భూమిలో గత 50 ఏళ్ల నుంచి సాగులో ఉన్నామన్నారు. అయితే తమకు తెలియకుండా అధికారులు మరొకరి పేరిట ఆన్‌లైన్ చేశారని వాపోయారు. న్యాయం చేయాలని తహసీల్దార్ రవికి వినతి పత్రం అందజేశారు.

సాయి నామస్మరణతో ఓలలాడిన భక్తజనం





ఎమ్మిగనూరులో సాయినాథుడిని ఊరేగిస్తున్న దృశ్యం, వెంకటసాయి ఆలయం వద్ద రథోత్సవం



ఆలూరు సాయిమందిరంలో భక్తుల సందడి



మద్దికెరలో పూజలందుకుంటున్న సాయినాథుడు

ఎమ్మిగనూరు: 'ఓం సాయి.. శ్రీ సాయి.. జయజయ సాయి..అంటూ భజన కీర్తనలు.. భక్తి పారవశ్యంతో భక్తజనం ఓలలాడగా శ్రీసాయి పల్లకోత్సవాలు ముందుకుసాగాయి. గురుపౌర్ణమి వేడుకలు సోమవారం డివిజన్ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయా ఆలయాల్లో ఉదయం 5.15 గంటలకు సాయిబాబాకు కాగడ హారతితో ఉత్సవ పూజలు మొదలయ్యాయి. అనంతరం సుప్రభాతసేవ, అభిషేకం, 8 గంటలకు ఉచిత సామూహిక సాయి సత్యవ్రతములు, 9 గంటలకు చందనోత్సవం, 12 గంటలకు హారతి, 1 గంటకు ఎమ్మిగనూరు శిల్పా ఎస్టేట్‌లో స్వామివారి పల్లకోత్సవం ఊరేగింపు జరిగింది. ఆయా ఆలయాల ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 గంటలకు పుష్పాభిషేకంతో పూజలు ముగించారు.

వెల్దుర్తి: పట్టణానికి చెందిన మహేశ్ శాస్త్రి, శ్యామలదేవి కుటుంబ సభ్యులు జర్నలిస్ట్ కాలనీలోని సాయినాథుడికి వెండి కడియం, అభిషేకానికి ఉపయోగించే వెండి విగ్రహం, జల్లెడ విరాళంగా అందించారు. స్థానిక పసువుల దేవాలయంలో దత్తాత్రేయ స్వామికి ప్రత్యేకాలంకరణ గావించి వ్రత పూజలు నిర్వహించారు. అమ్మవారి శాలలో వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి శాకాంబరీ అలంకరణలో దర్శనమిచ్చారు.